జాతీయ దిన పత్రిక

# తొలివెలుగు

మన భాష.. మన పత్రిక..

https://tholivelugu.com/

హైదరాబాద్ సంపుటి:01 సంచిక: 42 22-2-2026 వెల: రూ.2/- పేజీలు: 06



విలేకరులు కావలెను

జాతీయ దిన పత్రిక తొలివెలుగు మన భాష.. మన పత్రిక..

www.epaper.tholivelugu.com

Contacts

తెలంగాణ


94911 34365

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో

తొలివెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు.


## ఆ 'నాటకాల రాయుడు' రోజుకో వేషం వేశాడు

- తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ దోషులను కఠినంగా శిక్షిస్తామన్న సీఎం
- అక్రమాల నుంచి తప్పించుకోడానికే హెరిటేజ్ పై వైసీపీ నిందలు
- అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా వైసీపీ బూతుల పార్టీనేనని విమర్శ
- రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యతలో ప్రజలు కలిసిరావాలని పిలుపు
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయిమయం చేసిందని ఆరోపణ



గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జరిగిన నెయ్యి కల్తీ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ మహా పాపానికి పాల్పడిన నిందితులను నడిరోడ్డుపై నిలబెట్టి శిక్షిస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. వారి కల్తీ అక్రమాల నుంచి తప్పించుకోవడానికే ఇప్పుడు హెరిటేజ్ సంస్థపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 2024కు ముందు తిరుమల దర్శనానికి వెళ్లిన ప్రతి భక్తుడికి లడ్డూ ప్రసాదం నాణ్యత తగ్గిపోయిన విషయం అనుభవంలోకి వచ్చిందన్నారు. శ్రీవారి ప్రసాదం పవిత్రతను దెబ్బతీసే అధికారం ఎవ్వరికీ లేదని, కానీ గత పాలకులు దాన్ని అపవిత్రం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2లో



## ద్వైపాక్షిక వాణిజ్య లక్ష్యం 30 బిలియన్ డాలర్లు

- వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేసుకుందాం
- భారత ప్రధాని మోదీ, బ్రెజిల్ అధ్యక్షుడు
- లూలా డా సిల్వా నిర్ణయం
- అరుదైన ఖనిజాల్లో సహకారానికి ఒప్పందంపై సంతకాలు
- అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమన్న ప్రధాని మోదీ

2లో



## ఉన్నది మెరిట్ కోటానే

- పనిచేసే వారికే కాంగ్రెస్‌లో తగిన ప్రాధాన్యం
- దేశం ఆత్మనే కాంగ్రెస్.. పార్టీని, దేశాన్ని ఎవ్వరూ విడదీయలేరు
- ప్రజల మనసు గెలవడంతోనే ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్ల శాతం పెరుగుతోంది
- డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వికారాబాద్: కాంగ్రెస్‌లో ఏ కోటా ఉండదు.. కేవలం మెరిట్ కోటా మాత్రమే ఉంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బాగా పనిచేసే వారికి పార్టీలో తగిన ప్రాధాన్యం దక్కుతుందని చెప్పారు. వికారాబాద్‌లోని అనంతగిరి హరిత రిసార్ట్స్‌లో ఏర్పాటు చేసిన ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని శనివారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. డీసీసీ అధ్యక్షులుగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. దేశం ఆత్మనే కాంగ్రెస్.. కాంగ్రెస్ పార్టీని దేశాన్ని ఎవ్వరూ విడదీయలేరు అని చెప్పారు. దేశ స్వాతంత్ర్యానికి 140 ఏళ్ల

మిగతా 2లో

## యువమోర్చా నేతలపై థర్డ్ డిగ్రీ అత్యంత దుర్మార్గం!

- తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు
- బీజేవైఎం నేతల అరెస్ట్‌పై బీజేపీ తీవ్ర ఆగ్రహం
- పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే దాడులన్న బీజేపీ
- దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్




## కాంగ్రెస్ కార్యకర్తల నిరసన దిగ్భ్రాంతి కలిగించింది

- ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ ఆందోళనపై మంత్రి లోకేశ్ ఆగ్రహం
- దేశ ప్రతిష్ఠ దెబ్బతీసేలా వ్యవహరించారని తీవ్ర విమర్శ
- ప్రతిష్టాత్మక వేదికలను రాజకీయాలకు వాడుకోవడం సరికాదన్న లోకేశ్
- ఆవిష్కరణలపై దృష్టిపెట్టి దేశాన్ని నిర్మించుకోవాలని పిలుపు




## పని అయిపోయిందా.. ఇది మరో కుట్రా.?

- వాసుదేవరెడ్డి అరెస్టుపై బొత్స సత్యనారాయణ వ్యాఖ్య
- ఇన్నాళ్లూ వాసుదేవరెడ్డిని పావులా వాడుకున్న చంద్రబాబు ప్రభుత్వం
- అధికారులు, వైఎస్సార్ కాంగ్రెస్ నాయకుల అరెస్టులతో కక్షసాధించారు
- చంద్రబాబుపై మద్యం కేసు మూసివేతకీ సహకరించిన వాసుదేవరెడ్డి
- ఇప్పుడు అకస్మాత్తుగా అరెస్టు చేయడం సందేహాస్పదం







## పరీక్షలు ఉన్నాయని ఆందోళన వద్దు

- ఇంటర్ విద్యార్థులకు కవిత సూచన
- ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయాలని సూచన
- పరీక్షలు బాగా రాయలేనని ఆందోళన వద్దన్న కవిత
- పరీక్షలు అనేవి పూర్తి జీవితంలో చిన్న అంశమని వ్యాఖ్య

## కోర్టు తీర్పుపై ట్రంప్ 'యుద్ధం'..

- విదేశీ శక్తుల ప్రభావం ఉందంటూ సంచలన ఆరోపణలు!
- సుప్రీంకోర్టు తీర్పు తీవ్ర నిరాశ కలిగించిందన్న ట్రంప్
- న్యాయమూర్తులపై విదేశీ శక్తుల ఒత్తిడి ఉందేమోనని అనుమానం
- కొత్తగా 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధింపు
- అవసరమైతే వాణిజ్య దిగ్బంధం విధిస్తానని హెచ్చరిక



తన పన్నుల విధింపు అధికారాన్ని కట్టడి చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. శ్వేతసౌధంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన న్యాయవ్యవస్థపై ధ్వజమెత్తారు. ఈ తీర్పు దేశానికి తీరని అవమానమని, కొందరు న్యాయమూర్తులకు దేశం కోసం సరైన నిర్ణయం తీసుకునే ధైర్యం లేదని విమర్శించారు. అంతటితో ఆగకుండా, ఈ తీర్పు వెనుక 'విదేశీ ప్రయోజనాలు' ఉన్నాయని,




## తిరుమలలో పోటెత్తిన భక్తులు..

- సర్వదర్శనానికి 20 గంటలు
- తిరుమలలో భారీగా పెరిగిన భక్తుల రద్దీ
- వైకుంఠం కాంప్లెక్స్ దాటి శిలాతోరణం వరకు క్యూలైన్లు
- శుక్రవారం శ్రీవారిని దర్శించుకున్న 68,156 మంది భక్తులు
- వేసవి రద్దీకి ముందస్తు ఏర్పాట్లపై టీటీడీ సమీక్ష

## కాంగ్రెస్ కార్యకర్తల నిరసన

# దిగ్భ్రాంతి కలిగించింది: నారా లోకేశ్

ఢిల్లీలో నిన్న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026"లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సృష్టించిన గందరగోళంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం, విచారం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికపై వారి ప్రవర్తన దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. ఏఐ రంగంలో ఎదుగుతున్న భారత్ శక్తిని ప్రపంచానికి చాటేందుకు ఉద్దేశించిన సదస్సులో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు లోకేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "ఏఐ సూపర్ పవర్‌గా భారత్ ఎదుగుతున్న తీరును ప్రదర్శించేందుకు ఈ సదస్సు ఒక గొప్ప అవకాశం. అలాంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమాన్ని రాజకీయ వేదికగా మార్చడం ద్వారా ప్రపంచం ముందు మనందరి ప్రతిష్ఠను తగ్గించారు. ఇది దిగ్భ్రాంతికరం, విచారకరం" అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం ఇంతకంటే మెరుగైన గౌరవానికి అర్హమైనదని ఆయన అభిప్రాయపడ్డారు. "మనం ఇలాంటి చిల్లర రాజకీయాలను పక్కనపెట్టి, ఆవిష్కరణలు, నైపుణ్యం ద్వారా దేశ నిర్మాణానికి ప్రాధాన్యత ఇద్దాం" అని లోకేశ్ పిలుపునిచ్చారు. దేశ ప్రతిష్ఠకు సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయడం తగదని ఆయన హితవు పలికారు.

# యువమోర్చా నేతలపై థర్డ్ డిగ్రీ అత్యంత దుర్మార్గం!:

తెలంగాణలో బీజేపీ యువమోర్చా (బీజేవైఎం) నేతలపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకే పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ దాడులకు తెగబడ్డారని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే ఈ దారుణం జరిగిందని, ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. వివరాల్లోకి వెళితే, ఇటీవల జరిగిన 'ఏఐ గ్లోబల్ సమ్మిట్'లో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరు దేశానికి తలవంపులు తెచ్చిందని ఆరోపిస్తూ బీజేపీ నిరసనకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో, బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి శాంతియుతంగా నిరసన తెలిపేందుకు బయలుదేరిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేశ్ కుండెతో పాటు ఇతర నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని రామచందర్ రావు తెలిపారు. ఇది ప్రజాస్వామిక హక్కులను కాలరాయడమేనని అన్నారు. అంతేకాకుండా, అరెస్టు చేసిన నాయకులను పోలీస్ వ్యాన్‌లో తరలిస్తుండగా, వారి పట్ల అసభ్య పదజాలం వాడుతూ థర్డ్ డిగ్రీ ప్రయోగించడం హేయమైన చర్య అని విమర్శించారు. కేవలం ఢిల్లీలో ఉన్న రాహుల్ గాంధీ మెప్పు పొందడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఇంతటి దిగజారుడు చర్యలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. పోలీసులు తమ విధులను పక్కనపెట్టి, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న కార్యకర్తల్లా వ్యవహరించడం మానుకోవాలని హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నది జాతీయ పార్టీ అయిన బీజేపీ అనే స్పృహ పోలీసులకు ఉండాలని గుర్తుచేశారు. ఈ దాడి ఘటనపై తక్షణమే స్పందించాలని, బీజేవైఎం నాయకులను దుర్భాషలాడి, దాడికి పాల్పడిన పోలీసు అధికారులపై విచారణ జరిపి, వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని రామచందర్ రావు డిమాండ్ చేశారు. అంతేకాకుండా, బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# పరీక్షలు ఉన్నాయని ఆందోళన వద్దు

తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి జరగనున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షల్లో ఆందోళనకు గురికాకుండా ఎంత వస్తే అంత రాయాలని సూచించారు. ఫలితాల కోసం ఏమాత్రం ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. పరీక్షలు బాగా రాయలేనేమోననే ఆందోళనతో ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్లు వార్త చూశానని, కాబట్టి ఫలితాల గురించి భయపడవద్దని అన్నారు. పరీక్షలు అనేవి జీవితంలో చిన్న పందెమని గుర్తుంచుకోవాలని సూచించారు. ఒక పరీక్ష సరిగ్గా రాయకుంటే మన జీవితం అంతటితో ఆగిపోదని అన్నారు. పరీక్షల తర్వాత ఎంతో జీవితం ఉందని వ్యాఖ్యానించారు. పరీక్షల భయంతో ఏదైనా చేసుకుంటే తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంత క్షోభిస్తారో గుర్తుంచుకోవాలని అన్నారు. పరీక్షల వంటి చిన్న చిన్న అంశాలను దాటుకుంటూ వెళితే జీవితంలో పెద్ద పెద్ద వాటిని సులభంగా ఎదుర్కోవచ్చని అన్నారు.

# కోర్టు తీర్పుపై ట్రంప్ 'యుద్ధం'..

(మొదటి పేజీ తరువాయి)

న్యాయమూర్తులు బయటి వ్యక్తుల ప్రభావానికి లోనయ్యారని సంచలన ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తనను ఆపలేదని ట్రంప్ స్పష్టం చేశారు. పాత చట్టం (×జుజ్రూూ) కింద వేసిన పన్నులను కోర్టు కొట్టివేస్తే, తక్షణమే 'సెక్షన్ 122' కింద 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. "నేను ఎంత పన్ను వేయాలనుకుంటే అంత వేస్తాను. పాత చట్టాల కంటే ఇప్పుడు మా దగ్గర ఉన్నవి చాలా శక్తిమంతమైనవి. అవసరమైతే ఏ దేశంపైనైనా వాణిజ్య దిగ్బంధం విధిస్తాను, ఇతర దేశాల వాణిజ్యాన్ని దెబ్బతీసే అధికారం నాకుంది" అంటూ ఆయన తన దూకుడును ప్రదర్శించారు. సుంకాల విధింపు వల్ల అమెరికాలో పరిశ్రమలు కళకళలాడుతున్నాయని ట్రంప్ చెప్పుకొచ్చారు. జార్జియాలోని ఒక స్టీల్ ప్లాంట్ యజమాని తనను కలిసి "సార్, మిమ్మల్ని ముద్దు పెట్టుకోవాలని ఉంది" అని అన్నారని ఆయన గుర్తు చేసుకున్నారు. విదేశీ వస్తువుల దిగుమతి ఆగిపోవడంతో అమెరికాలో నిరుద్యోగం తగ్గిందని, స్టాక్ మార్కెట్ (ణశీష జీశీఅవం) 50 వేల మార్కును దాటిందని ఆయన గర్వంగా ప్రకటించారు. సుప్రీంకోర్టు తీర్పుతో గతంలో వసూలు చేసిన సుమారు 175 బిలియన్ డాలర్ల పన్ను ఆదాయం ఇప్పుడు అనిశ్చితిలో పడింది. ఆ డబ్బును వెనక్కి ఇవ్వాల్సి ఉంటుందా? అన్న ప్రశ్నకు.. "కోర్టు ఆ విషయం గురించి చర్చించలేదు, దీనిపై మరో ఐదేళ్ల పాటు కోర్టులో పోరాటం సాగుతుంది" అని ట్రంప్ దాటవేశారు.

# ఆ 'నాటకాల రాయుడు' రోజుకో వేషం వేశాడు

(మొదటి పేజీ తరువాయి)ది

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 2024కు ముందు తిరుమల దర్శనానికి వెళ్లిన ప్రతి భక్తుడికి లడ్డూ ప్రసాదం నాణ్యత తగ్గిపోయిన విషయం అనుభవంలోకి వచ్చిందన్నారు. శ్రీవారి ప్రసాదం పవిత్రతను దెబ్బతీసే అధికారం ఎవ్వరికీ లేదని, కానీ గత పాలకులు దాన్ని అపవిత్రం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. "వారు కొనుగోలు చేసిన నెయ్యి నమూనాలను గుజరాత్‌లోని నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డుకు (చీణణదీ) పరీక్షల నిమిత్తం పంపిస్తే, అది అసలు నెయ్యే కాదని, అందులో జంతువుల కొవ్వు కలిసిందని ల్యాబ్ నివేదిక ఇచ్చింది. దీనిపై ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సెట్) సైతం తన నివేదికలో కీలక విషయాలను వెల్లడించింది. సరఫరా చేసింది నెయ్యి కాదని, కేవలం రసాయనాలతో తయారు చేసినట్లు తేల్చింది" అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ తప్పును తాము బయటపెడుతుంటే, దొంగే దొంగా అని అరిచినట్లుగా తిరిగి ప్రభుత్వంపైనే బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు.

**నాటకాల రాయుళ్లది రోజుకో వేషం**

వివేకానంద రెడ్డి హత్య ఘటనను ప్రస్తావిస్తూ... ఆ 'నాటకాల రాయుడు' రోజుకో వేషం వేశాడని, చివరకు తన చిన్నాన్న కుమార్తె కూడా మోసపోయేలా నాటకాలు రక్తి కట్టించాడని పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి విమర్శించారు. అలాంటి వారే ఇప్పుడు తిరుమల నెయ్యి విషయంలోనూ అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. మసీదు, చర్చి, దేవాలయం ఏదైనా వాటి పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అందుకే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించామని తెలిపారు. శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు వెంకటేశ్వర స్వామి ఫొటోలను చెప్పులతో పట్టుకుని, సభలో రాజకీయం చేసి, ఆ తర్వాత ఫొటోలను అక్కడే పడేసి వెళ్లారని, వారికెందుకు ఇంత అహంకారమని ప్రశ్నించారు. వైసీపీ నేతల భాషపై చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గతంలో అసెంబ్లీలో నా భార్యపై అత్యంత నీచంగా మాట్లాడి వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఆ పార్టీ బూతులు మాట్లాడటం మాత్రం మానలేదు. ఆబోతుల మాదిరిగా తయారై రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. వారితో తిట్టించుకోవడానికే మనం రాజకీయం చేస్తున్నామా?" అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొందరు చెత్త రాజకీయాలు, రౌడీ రాజకీయాలు చేస్తున్నారని, పరామర్శల పేరుతో వెళ్లి అమాయకులను తమ కార్ల కింద తొక్కించి చంపుతారని, కానీ వారిని పరామర్శించరని విమర్శించారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఆర్థికంగా విధ్వంసం చేశారని, పరిశ్రమలను తరిమికొట్టి ఆంధ్రప్రదేశ్‌పై ఉన్న నమ్మకాన్ని పోగొట్టారని చంద్రబాబు ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయాలు, భవిష్యత్ ఆదాయాన్ని సైతం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభమైందని తెలిపారు. గత పాలకులు రాష్ట్రాన్ని గంజాయిమయం చేశారని, తమ ప్రభుత్వంలో మత్తు పదార్థాలు సేవించి ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందనే భయంతోనే మదనపల్లి అత్యాచార కేసులో నిందితుడు ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తుచేశారు. శాంతిభద్రతలకే తన తొలి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. చెడును నిరాకరించే శక్తి ప్రజల్లో వచ్చినప్పుడే రాజకీయ ప్రక్షాళన సాధ్యమవుతుందని, రాష్ట్రాన్ని కాపాడుకునే ఈ బృహత్కార్యంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు.

కొండపై భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో సర్వదర్శనానికి ఏకంగా 18 నుంచి 20 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయి, క్యూలైన్లు బయట శిలాతోరణం వరకు విస్తరించాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శనివారం ఉదయం వెల్లడించిన వివరాల ప్రకారం, శుక్రవారం ఒక్కరోజే 68,156 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 28,295 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.46 కోట్లుగా నమోదైంది. గురువారంతో పోలిస్తే దర్శన సమయం 10–12 గంటల నుంచి ఒక్కసారిగా 20 గంటలకు చేరడం రద్దీ తీవ్రతకు అద్దం పడుతోంది. మరోవైపు, రానున్న వేసవి సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ అధికారులు ముందస్తు ఏర్పాట్లపై దృష్టి సారించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, దర్శన సమయాన్ని తగ్గించే లక్ష్యంతో టీటీడీ అదనపు ఈవో ఆధ్వర్యంలో నిన్న ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. డేటా ఆధారిత వ్యూహంతో రద్దీని సమర్థవంతంగా నియంత్రించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ద్వైపాక్షిక వాణిజ్య లక్ష్యం 30 బిలియన్ డాలర్లు

న్యూఢిల్లీ: రాబోయే ఐదేళ్లలో వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 30 బిలియన్ డాలర్లకు చేర్చాలని భారత్, బ్రెజిల్ లక్ష్యంగా నిర్దేశించుకున్నాయి. అరుదైన ఖనిజాల విషయంలో పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయానికొచ్చాయి. ఈ మేరకు ఒప్పందంపై సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా శనివారం ఢిల్లీలో సమావేశమయ్యారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా చర్చించారు. రక్షణ, ఇంధనం, ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు తదితర కీలక రంగాల్లో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు. ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో భారత్‌బ్రెజిల్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం బలపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన టారిఫ్‌లపై అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపైనా అభిప్రాయాలు పంచుకున్నారు. ఉగ్రవాదం విషయంలో భారత్, బ్రెజిల్ దేశాలది ఒకేమాట అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదులు, ఉగ్రవాద పోషకులు మానవాళికి అతిపెద్ద శత్రువులు అని తేల్చిచెప్పారు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు పరిష్కారం కావాలంటే అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరం అని పునరుద్ఘాటించారు. సంస్కరణలకు భారత్, బ్రెజిల్ మద్దతిస్తున్నాయని తెలిపారు. లూలా డా సిల్వాతో భేటీ అనంతరం మోదీ మీడియాతో మాట్లాడారు. లాటిన్ అమెరికాలో భారత్‌కు బ్రెజిల్ అతిపెద్ద వ్యాపార భాగస్వామి అని గుర్తుచేశారు. వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి 30 బిలియన్ డాలర్లకు చేర్చడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టంచేశారు. ఇరుదేశాల మధ్య వాణిజ్యం అంటే కేవలం అంకెలు కాదని.. విశ్వాసానికి ప్రతిబింబమని వ్యాఖ్యానించారు. భారత్, బ్రెజిల్ మధ్య మొత్తం తొమ్మిది ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్, బ్రెజిల్ మధ్య దశాబ్దాలుగా వాణిజ్య బంధం కొనసాగుతోంది.

# ఉన్నది మెరిట్ కోటానే

(మొదటి పేజీ తరువాయి)



ముందే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని.. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్.. కాంగ్రెస్ తెచ్చిన స్వాతంత్ర్యం.. ఇచ్చిన రాజ్యాంగాన్ని వినియోగించుకొని ఉద్భవించిన పార్టీలు ఇప్పుడు కాంగ్రెస్ ముక్త భారత్ అంటున్నాయని ఎద్దేవా చేశారు. త్యాగాల పార్టీ కాంగ్రెస్ భారత దేశ ఆత్మగౌరవం గ్రామాల్లో ఉందని నమ్మే పార్టీ కాంగ్రెస్ అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇటీవల కొన్ని పార్టీలు రాజ్యాంగాన్ని రద్దు చేయాలని, లేదంటే సమూలంగా మార్చేయాలనే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. మహాత్మాగాంధీ, నెహ్రూ వంటి నాయకులు దేశ స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లారన్నారు. గాంధీ బ్రిటిష్ వారిపై తిరగబడితే వారు ఆయనపై కనీసం లాఠీ కూడా ఎత్తలేదని, కానీ మన దేశానికి చెందిన ఓ పార్టీ నాయకుల తుపాకీ గుండ్లకు బలి కావాల్సి వచ్చిందని తెలిపారు. గాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించారన్నారు. త్యాగాల చరిత్ర కలిగిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్‌గాంధీ 4వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. 'డీసీసీ అధ్యక్షులుగా ఎన్నికైనవారు జిల్లాకు అధిపతులమని భావించొద్దు.. వ్యతిరేకించిన వారిని అణచివేసే ప్రయత్నాలు చేయొద్దు'అని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తాను పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక ప్రతీ నాయకుడి ఇంటికి వెళ్లి కలిసి మద్దతు అడిగానని గుర్తు చేసుకున్నారు. అందరూ కలిసి పనిచేయడంతోనే రెండున్నర శాతం ఉన్న కాంగ్రెస్ ఓట్లను 40 శాతానికి తెచ్చుకోవడంతోపాటు అధికారంలోకి రాగలిగామని స్పష్టం చేశారు. 119 నియోజకవర్గాల్లో 42 లక్షల డిజిటల్ సభ్యత్వాలు చేయించామన్నారు. డీసీసీ అధ్యక్షులుగా బాగా పనిచేసిన వారికి ఎమ్మెల్యేలుగా అవకాశం ఇచ్చామని చెప్పారు. డీసీసీ అధ్యక్ష పదవులను దుర్వినియోగం చేయొద్దని, పార్టీ విశ్వాసాన్ని దెబ్బతీయొద్దని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో రెండు శాతం తేడాతో అధికారంలోకి వచ్చిన మనం పార్లమెంట్ ఎన్నికల్లో 4 శాతం ఓట్లు పెంచుకున్నామని, మున్సిపల్ ఎన్నికల్లో 12 శాతానికి చేరుకున్నామని, ప్రజల మనసు గెలవడంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. బీజేపీ కాంగ్రెస్ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. పార్లమెంటులో రాహుల్‌గాంధీని మాట్లాడనీయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, బడుగులు, బలహీన వర్గాల గొంతు నొక్కే కుట్ర చేస్తోందని ఆరోపించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో క్వాలిటీ లీడర్‌ప్‌ను తయారు చేయటమే సంఘటన్ సృజన్ అభియాన్ లక్ష్యమని చెప్పారు. దేశంలో సంస్థాగత మార్పునకు ఇది దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, శిక్షణ నిర్వహణ కమిటీ చైర్మన్ టి.రామ్మోహన్‌రెడ్డి, వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య తదితరులు పాల్గొన్నారు.

# పని అయిపోయిందా.. ఇది మరో కుట్రా.?

అమరావతి : మద్యం అక్రమ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఏపీ బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్(ఏపీబీసీఎల్) అప్పటి మేనేజింగ్ డైరెక్టర్ వాసుదేవరెడ్డిని ఇప్పటి వరకు వాడుకున్న చంద్రబాబు ప్రభుత్వం, ఇప్పుడు అరెస్ట్ చేసిందని, ఆయనతో పని అయిపోయిందా లేక ఇది మరో కుట్రా అని శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. జరగని మద్యం కుంభకోణం కేసులో వైఎస్సార్‌సీపీ నేతలను లక్ష్యంగా చేసుకున్న కూటమి ప్రభుత్వం, ఇందుకు వాసుదేవరెడ్డిని ఓ పావుగా వాడుకుందని, ఆయన్ను హింసించి, ప్రలోభపెట్టి వారికి కావాల్సిన విధంగా ఆయన్నుంచి వాంగ్మూలాలు తీసుకుందని బొత్స శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఏ స్కీమ్ ప్రకారం ఇంత బురదజల్లారని ఆయన ప్రశ్నించారు.అన్యాయంగా ఆఫీసర్లను, వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి జైలులో నిర్బంధించారని, వారందరినీ న్యాయస్థానాలు విడుదల చేయడంతోనే ఈ కేసులో అసలు స్కామ్ లేదని అర్థమవుతోందని బొత్స వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లూ ఏ2ను బయట ఉండనిచ్చి, తాము ఎంచుకున్న అధికారులను, నాయకులను అరెస్టులు చేయడాన్ని బట్టే ఇందులో ఏ స్కామ్ లేదని అందరికీ అర్థమయ్యిందని, ఇదంతా సర్కారు జల్లిన బురదేనని అర్థమవుతోందని అన్నారు. వరుసగా లడ్డూ కల్తీ వివాదంలో దొరికిపోవడం, హెరిటేజ్ ఇందాపూర్ బంధం బయటపడడం, శాసనమండలిలో కనీసం సమాధానం చెప్పలేని దుర్గతి పట్టడంతో.. ఇపుడు ఏదో కొత్త కుట్రకు పదును పెడుతున్నట్లు అర్థమవుతోందని బొత్స వ్యాఖ్యానించారు. చంద్రబాబు సాగించిన మద్యం దోపిడీపై ఫిర్యాదు చేసిన అప్పటి బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి తాను గతంలో ఇచ్చిన వాంగ్మూలానికి పూర్తి భిన్నంగా అబద్ధపు వాంగ్మూలం ఇచ్చి చంద్రబాబు మద్యం కేసు మూసివేతకు సహకరించిన విషయమూ తెలిసిందేనన్నారు. బొత్స ఇంకా ఏమన్నారంటే.. "వాసుదేవరెడ్డిని అడ్డం పెట్టుకుని పలువురు వైఎస్సార్‌సీపీ నేతలను, అప్పటి ప్రభుత్వ హయాంలోని కీలక అధికారులను అక్రమంగా అరెస్ట్ చేసి నెలల పాటు జైల్లో ఉంచింది. అయితే న్యాయస్థానాలు బెయిల్ ఇవ్వడంతో వారందరూ జైలు నుంచి విడుదలయ్యారు. ఇన్ని రోజులు ఏ2గా ఉన్న వాసుదేవరెడ్డి స్వేచ్ఛగా బయట తిరుగుతున్నప్పుడు కనీస స్థాయిలో కూడా అభ్యంతరం చెప్పని చంద్రబాబు ప్రభుత్వం, ఇప్పుడు తన నిజ స్వరూపాన్ని బయట పెట్టింది. వాసుదేవరెడ్డి బయట ఉండటానికి వీల్లేదని, ఆయన సాక్ష్యాలను తారుమారు చేస్తారని, అందువల్ల ఆయన్ను అరెస్ట్ చేసినట్లు సన్నాయి నొక్కులు నొక్కుతోంది. వాస్తవానికి ఇదంతా కూడా ఓ నాటకంలా కనిపిస్తోంది. ఇన్ని రోజులు తమ చెప్పు చేతల్లో ఉన్న వాసుదేవరెడ్డి నుంచి వారికి కావాల్సిన విధంగా వివరాలు తెలుసుకున్న సిట్, ఇప్పుడు అదే వ్యక్తి నుంచి కొత్తగా రాబట్టాల్సిన వివరాలు ఏముంటాయి



## మహిళా భవన నిర్మాణానికి భూమిపూజ

- రూ. 10 లక్షల ఎమ్మెల్యే నిధులతో నిర్మాణం
- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ రూప

**రాజాపేట, ఫిబ్రవరి 21 (తొలివెలుగు):** రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య రూ.10 లక్షల వ్యయంతో నిధులు మంజూరు చేయగా, గ్రామ సర్పంచి భీమగాని రూప బాల నరసయ్య గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచి భీమగాని రూప బాల నరసయ్య మాట్లాడుతూ.. గ్రామ మహిళల విన్నపాన్ని గౌరవించి వెంటనే భవనం మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహిళల ఆత్మనిర్భరతకు, సంఘ కార్యకలాపాల అభివృద్ధికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొంత సుధాకర్, వార్డు సభ్యులు గుంటి భాగ్య కృష్ణ, బైకాని కావ్య కంకయ్య, గణపురం శ్రీకాంత్, సొల్లేటి కవిత స్వామి, భీమగాని కవిత కృష్ణ, మహేశ్వరం మాధురి సుధాకర్, బడే రాజు, గంగు రాజిరెడ్డి, ఎస్.కె. మీరా, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యాదిలో నా తెలంగాణ.. ఉస్మానియాలో వీరారెడ్డి

- 15 ఏళ్లకే ఉద్యమ బాట పట్టిన వంచ
- తొలి, మలి దశ పోరాట స్మృతుల నెమరువేత



**రాజాపేట, ఫిబ్రవరి 21 (తొలివెలుగు):** హైదరాబాద్ మహానగరం నడిబొడ్డున ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ ఉద్యమాల పురిటిగడ్డగా పేరుగాంచింది. ఆ చారిత్రక ప్రాంగణాన్ని తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు వంచ వీరారెడ్డి సందర్శించి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. "ఆడుతూ పాడుతూ చదువుకునే రోజుల్లోనే 1969 తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడింది. ఆ రోజుల జ్ఞాపకాలు ఈరోజు మళ్లీ కళ్లముందు కదిలాయి. గత స్మృతులను గుర్తుచేసుకుంటూ ఉద్యమాల పురిటిగడ్డ ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించాను" అని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన తాను అప్పటికి కేవలం 15 ఏళ్ల వయస్సులోనే ఉద్యమంలో పాల్గొన్నానని చెప్పారు. రాయగిరి, భువనగిరి మీదుగా రైలు ఎక్కి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద దిగిపడి కాలినడకన యూనివర్సిటీకి చేరుకుని జై తెలంగాణ నినాదాలు చేసిన రోజుల్ని స్మరించుకున్నారు. "పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నా ఉద్యమాన్ని వీడలేదు. తెలంగాణ రాష్ట్రం అవతరణకు దగ్గరగా వచ్చిన సమయంలో కొన్ని రాజకీయ కుట్రలతో ఆ కల నిలిచిపోయింది. అది మా హృదయాలను కలచివేసింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. తరువాత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో మలిదశ ఉద్యమం ప్రారంభమై తెలంగాణ స్వరాష్ట్ర కల సాకారమైందని, ఆ ఆనందం తెలంగాణ ప్రజలందరికీ దక్కిందని పేర్కొన్నారు. స్వరాష్ట్ర సాధనలో తాను భాగస్వామ్యమైనందుకు గర్వంగా ఉందని వంచ వీరారెడ్డి తెలిపారు.

## అన్నదాతల గోస.. రాజాపేటలో మహా ధర్నా

- యూరియా కొరతను నిరసిస్తూ బీఆర్ఎస్ పిలుపు
- భారీగా తరలిరావాలని నేతల విజ్ఞప్తి

**రాజాపేట, ఫిబ్రవరి 21 (తొలివెలుగు):** రాజాపేట మండలంలో యూరియా ఎరువు కొరత తీవ్రంగా ఉండటంపై సోమవారం ఉదయం 9.30 గంటలకు రాజాపేటలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు ప్రకటించారు. రైతన్నలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రైతు జస్వంత్ మాట్లాడుతూ.. యూరియా అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సరఫరా పెంచి రైతుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పార్టీకి చెందిన అన్ని విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు, మాజీ మరియు ప్రస్తుత డైరెక్టర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా విభాగ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పాల సంఘం చైర్మన్లు, స్వచ్ఛంద సంస్థల నాయకులు పెద్ద ఎత్తున హాజరై రైతులకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు ఎర్రగోకుల జస్వంత్, సట్టు తిరుమలేష్, గుంటి మధుసూదన్ రెడ్డి, బొంగోని ఉప్పలయ్య గౌడ్, మొలుగు సోమలింగం, కర్ల కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కంటిచూపుకు 'రాజగోపాల్' కవచం

- 11 విడతల్లో 8424 మందికి పరీక్షలు
- 1747 మందికి శస్త్రచికిత్సలు
- 3427 మందికి ఉచిత కంటిఅద్దాలు
- నేడు చండూరు మండల ప్రజలకు 12వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం



**మునుగోడు/చౌటుప్పల్, ఫిబ్రవరి 21 (తొలివెలుగు):** మునుగోడు నియోజకవర్గ ప్రజల కంటిచూపుకు అండగా నిలుస్తున్నారు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. పేదలు, వృద్ధులు, మహిళలు కంటి సమస్యలతో బాధపడకూడదనే సంకల్పంతో ఆయన ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు విశేష ఫలితాలు సాధిస్తున్నాయి. వేలాది మంది నిరుపేదలకు ఈ శిబిరాలు నిజమైన ఆశాకిరణంగా మారాయి. తన మాతృమూర్తి స్మారకార్థం స్థాపించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఈ సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహిస్తున్నారు. "పేదోళ్ల కండ్లలో వెలుగులు చూడాలి" అన్న లక్ష్యంతో ఎమ్మెల్యే స్వయంగా పర్యవేక్షణ చేస్తూ శిబిరాల విజయవంత నిర్వహణకు కృషి చేస్తున్నారు. ఇప్పటివరకు 11 విడతలుగా నిర్వహించిన శిబిరాల్లో మొత్తం 8424 మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో 1747 మందికి కంటి శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి కాగా, ఆపరేషన్ అవసరం లేని 3427 మందికి ఉచితంగా కంటిఅద్దాలు పంపిణీ చేశారు. విడతల వారీగా పరిశీలిస్తేమొదటి విడతలో మునుగోడులో 216 మందికి, రెండో విడతలో 108 మందికి శస్త్రచికిత్సలు చేశారు. మూడో విడతలో చండూరు మున్సిపాలిటీకి చెందిన 129 మంది, నాలుగో విడతలో నాంపల్లి మండలంలో 229 మంది, ఐదో విడతలో మర్రిగూడలో 171 మంది లబ్ధి పొందారు. ఆరవ విడతలో చండూరు మండలం బంగారిగడ్డ గ్రామంలో 198 మంది, ఏడో విడతలో ఘట్టుప్పల్‌లో 65 మంది, ఎనిమిదో విడతలో నారాయణపూర్‌లో 132 మంది శస్త్రచికిత్సలు చేయించుకున్నారు. తొమ్మిదో విడతలో చౌటుప్పల్ మున్సిపాలిటీలో 82 మంది, పదో విడతలో లక్కారం గ్రామంలో 160 మంది, పదకొండో విడతలో మునుగోడు మండల కేంద్రంలో 257 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశారు. నేడు (ఫిబ్రవరి 22, ఆదివారం) చండూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలతో పాటు చండూరు మున్సిపాలిటీ పరిధిలోని పది వార్డుల ప్రజల కోసం మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో 12వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరాన్ని ఫీనిక్స్ ఫౌండేషన్ మరియు శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహిస్తున్నారు. శిబిరం నిర్వహణపై ఇప్పటికే గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలో విస్తృత ప్రచారం చేపట్టారు. స్థానిక నాయకులు అర్హులైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఒక్కరైనా కంటి సమస్యతో బాధపడకుండా చేయాలనే దృఢసంకల్పంతో ఎమ్మెల్యే ప్రణాళిక రూపొందించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా 10 వేల మందికి కంటి శస్త్రచికిత్సలు చేయించేందుకు టార్గెట్ నిర్ణయించారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రజాప్రతినిధి తీసుకుంటున్న ఈ చర్యలను స్థానికులు అభినందిస్తున్నారు.





## ఈనెల 23న క్షీరాభిషేక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



- టి.యు.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న

**వలిగొండ, ఫిబ్రవరి 21 (తొలివెలుగు):** ఈనెల 23న వలిగొండ పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించనున్న క్షీరాభిషేక కార్యక్రమాన్ని ఉద్యమకారులు భారీ ఎత్తున హాజరై జయప్రదం చేయాలని టి.యు.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి పిలుపునిచ్చారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. శనివారం వలిగొండ పట్టణ కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సబ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పాత్రికేయుల సమావేశంలో ప్రకటించిన విషయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల నలుమూలల నుండి ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ ఉద్యమకారులు చిలుగూరి సత్తిరెడ్డి, జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి, బొడిగే సుదర్శన్, కళాకారుల విభాగం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎదురుగట్ల యాదగిరి, కొండూరు సత్తయ్య, కన్నెకంటి శ్రీనివాసచారి, ఎదురుగట్ల లక్ష్మయ్య, ఎదురుగట్ల సందయ్య, ఎడవల్లి కిరణ్, దండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులతో భయపెట్టలేరు!

- బాల్క సుమన్‌పై కేసులను ఖండించిన రాజాపేట బీఆర్ఎస్ నేతలు
- రేవంత్ సర్కార్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు: సట్టు తిరుమలేష్

**రాజాపేట, ఫిబ్రవరి 21 (తొలివెలుగు):** మున్సిపల్ ఎన్నికల్లో గెలవలేక గెలిచిన కౌన్సిలర్లను భయపెట్టి, డబ్బులు ఎగజల్లుతున్నారని ప్రశ్నించినందుకు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై కేసులు నమోదు చేసి 14 రోజుల రిమాండ్ విధించడం అప్రజాస్వామిక చర్య అని బీఆర్ఎస్ రాజాపేట మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ విమర్శించారు. శనివారం రాజాపేటలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు. త్వరలోనే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్, ఉపాధ్యక్షులు మొలుగు సోమలింగం గుప్త, గుంటి రాజయ్య, ఎర్రగోకుల చంద్రయ్య, ఎర్రగుంట కిషన్, అంకతి సుదర్శన్, రేణిగుంట సర్పంచ్ కర్ర వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలవలపల్లి వాటర్ ప్లాంట్‌కు మహర్దశ

- మరమ్మత్తుల కోసం రూ. 45 వేలు అందజేసిన ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్
- తీరనున్న గ్రామస్థుల తాగునీటి కష్టాలు



**చౌటుప్పల్, ఫిబ్రవరి 21 (తొలివెలుగు):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ముందుకొచ్చింది. మునుగోడు మండలం కలవలపల్లి గ్రామంలోని వాటర్ ఫిల్టర్ ప్లాంట్ మరమ్మత్తులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.45 వేల ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలో గత కొంతకాలంగా వాటర్ ప్లాంట్ పనిచేయకపోవడంతో త్రాగునీటి కోసం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ సూచనల మేరకు డైరెక్టర్ అశోక్ ఈ నిధులను అందజేశారు. ప్లాంట్ మరమ్మత్తులను వెంటనే చేపట్టి, యథావిధిగా శుద్ధి చేసిన త్రాగునీటిని సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి, ప్రాథమిక సదుపాయాల మెరుగుదలలో ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. వాటర్ ప్లాంట్ మరమ్మత్తులకు ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ ప్రతినిధులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. త్రాగునీటి సమస్య త్వరలోనే పరిష్కారం కావడంతో గ్రామంలో ఆనందం వ్యక్తమవుతోంది.

## యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 21 (తొలివెలుగు):** సోమవారం నిర్వహించే ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం యధాతథంగా కొనసాగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే కలెక్టరేట్‌కు హాజరై తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని కలెక్టర్ తెలిపారు.



జాతీయ దిన పత్రిక
తొలివెలుగు
మన భాష.. మన పత్రిక..




# సమరయోధులకు దక్కనున్న గౌరవం

- మంత్రి పొన్నం ప్రకటనపై హర్షం వ్యక్తం చేసిన మలిదశ ఉద్యమకారులు
- వెంటనే జీవో జారీ చేయాలి: సంగిశెట్టి క్రిస్టఫర్

**వలిగొండ, ఫిబ్రవరి 21 (తొలివెలుగు):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ సర్వస్వాన్ని అర్పించి, కేసులు ఎదుర్కొని జైలు పాలైన సమరయోధులకు గౌరవం దక్కనున్నట్లు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడం హర్షణీయమని మలిదశ ఉద్యమకారుడు, టి.యు.జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు అనేక త్యాగాలు చేశారని గుర్తుచేశారు. ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం గత ఎనిమిదేళ్లుగా ప్రభుత్వంతో పోరాడుతున్నామని తెలిపారు. చివరకు ఉద్యమకారుల దీర్ఘకాల పోరాట ఫలితంగానే మంత్రి చేసిన ఈ ప్రకటన వెలువడిందని అన్నారు. అయితే ప్రకటనతో మాత్రమే సరిపెట్టకుండా వెంటనే ప్రక్రియ ప్రారంభించి జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. జీవో వెలువడేంతవరకు ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వం తక్షణమే న్యాయ కమిటీ ఏర్పాటు చేసి నిజమైన ఉద్యమకారులను గుర్తించాలని సంగిశెట్టి క్రిస్టఫర్ కోరారు.

# చౌటుప్పల్‌లో కాంగ్రెస్ – బీజేపీ కార్యకర్తల ఘర్షణ



- లింగోజీగూడెంలో రక్తం చిందిన రాజకీయ కక్షలు
- వాట్సాప్ గ్రూపు గొడవతో కాంగ్రెస్ నేతపై దాడి
- బీరు సీసాతో తల పగలగొట్టిన వైనం
- ఆసుపత్రిలో బోసు బాబుకు చికిత్స

**చౌటుప్పల్, ఫిబ్రవరి 21 (తొలివెలుగు):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మున్సిపల్ కేంద్ర పరిధిలోని లింగోజీ గూడెం గ్రామం 3వ వార్డులో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో కాంగ్రెస్ నాయకుడు బోసు బాబు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం ప్రకారం, ఇటీవల జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిపై కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గెలుపొందారు. అనంతరం గ్రామ వాట్సాప్ గ్రూప్ నుండి కొందరు కాంగ్రెస్ నాయకులను తొలగించడం, అలాగే అసభ్య పదజాలంతో దుర్భాషలు మాట్లాడిన ఘటనతో వివాదం ప్రారంభమైనట్లు తెలుస్తోంది. వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లను "నన్నెందుకు తొలగించారు" అని ప్రశ్నించిన కాంగ్రెస్ నాయకుడు బోసు బాబును, "దర్బార్ బార్‌లో ఉన్నాండ అక్కడికి రా మాట్లాడుకుందాం" అంటూ పిలిచినట్లు సమాచారం. అక్కడికి వెళ్లిన బోసు బాబుపై కొందరు బీజేపీ కార్యకర్తలు బీర్ బాటిళ్లతో దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో ఆయన తలకు తీవ్ర గాయం కావడంతో రక్తస్రావం జరిగింది. స్థానికులు వెంటనే ఆయనను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై స్థానిక కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లింగోజీ గూడెం గ్రామంలో గత 15 సంవత్సరాలుగా ఒకే వర్గం ఆధిపత్యం కొనసాగుతోందని, ఈసారి బీజేపీ గెలవకపోవడంతో కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.






# ఖాకీ కిడ్స్" గా పాఠశాల విద్యార్థులు

ఆదిలాబాద్ జిల్లాలో ప్రమాదా లను నివారించడానికి మొట్ట మొదటిసారిగా "ఖాకీ కిడ్స్" పేరుతో నూతన కార్యక్రమాన్ని ఈరోజు ఉదయం స్థానిక పోలీ సు హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ లాంచనంగా ప్రారంభించా రు. రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి గారి చే ప్రారంభించబడిన "అరైవ్ అలైవ్" లో భాగంగా, ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన పలు ప్రభు త్వం ప్రైవేటు పాఠశాలల వి ద్యార్థులు "ఖాకీ కిడ్స్" గా మా రనున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లో ఒక్కొ క్క కానిస్టేబుల్ ని ఎంపిక చేసి ఈ కానిస్టేబుల్ ప్రతి వారంలో మూడు పాఠశాలలను సంద ర్శించి విద్యార్థులకు సైబర్ క్రై మ్ పై, ట్రాఫిక్ నియమ నిబం ధనలపై అవగాహన కల్పించి వారిని "ఖాకీ కిడ్స్" గా మార్చ నున్నారు. అవగాహన పొంది న ప్రతి ఒక్క విద్యార్థికి జిల్లా పోలీసు శాఖ తరపున ఒక బ్యాడ్జిను అందజేయడం జరు గుతుంది. వీరు తమతో పా టుగా తమ కుటుంబ సభ్యు లను తల్లిదండ్రులను చుట్టు పక్కల వాళ్ళని వారికి తెలిసి న ప్రతి ఒక్కరిని హెల్మెట్ ధరిం చేలా ప్రోత్సహించాలని, రోడ్డు పై ట్రిబల్ రైడింగ్, కార్ల నందు సీట్ బెల్ట్, రాజ్ డ్రైవింగ్ జరగ కుండా ప్రోత్సహించి ప్రమా దాలను అరికట్టేలా తమ వం తు పాత్ర పోషించాలని పోలీ సు వ్యవస్థకు సహకరించి ప్రా ణనష్టాన్ని తగ్గించాలని తెలి పారు. అదేవిధంగా దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ క్రైమ్ నేరాలను అరిక ట్టడానికి అవగాహన మాత్రమే ఉపయోగపడుతుందని, అవ గాహన కల్పించి చైతన్య పర చడం తో సైబర్ నేరాలను అరి కట్టవచ్చని తెలిపారు. వీరంద రి కీ ప్రతి రోజు జిల్లాలో జరు గుతున్న నూతన సైబర్ క్రైమ్ పద్ధతులను సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న తీరులను వివరించి చైతన్యపరచాలని తెలిపారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ప్రా ముఖ్యతను తెలియజేయాల ని తెలిపారు. సైబర్ క్రైమ్ జరి గిన వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచిం చారు. అదేవిధంగా విద్యార్థు లు ఇంటర్నెట్ వాడటంద్వారా వాటిచే జరిగే దుర్వినియోగం, ఆన్లైన్ మోసాలు, వాటి వల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన పి మౌనిక ఐపిఎస్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కె స్వామి, ప్రేమ్ కుమార్, ప్రణయ్ కుమార్, రిసర్వ్ ఇన్స్పెక్టర్లు టి మురళి, ఎన్ చంద్రశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.



# సింగరేణి భవిష్యత్తు, కార్మిక హక్కులపై కీలక ప్రకటనలకు వేదిక

**శ్రీరాంపూర్‌లో నేడు ఐఎన్‌టీయూసీ మహాసభ**

**మంచిర్యాల, 21, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి సంస్థతో పాటు బొగ్గు గని కార్మికులు ఎదుర్కొంటున్న సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో, కార్మిక ఉద్యమంలో కీలక మలుపుగా నిలవనున్న సింగరేణి కార్మికుల మహాసభ నేడు మంచిర్యాల జిల్లా లోని శ్రీరాంపూర్‌లో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ఆధ్వర్యంలో జరగనుంది. ఈ మహాసభ సింగరేణి భవిష్యత్తు దిశ, కార్మికుల హక్కులు, ప్రైవేటీకరణ ముప్పు, రానున్న వేతన ఒప్పందాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించే వేదికగా నిలవనుందని కార్మిక వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది.

ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జి. సంజీవరెడ్డి మాజీ కార్మిక మంత్రి, మాజీ ఎంపీ, అఖిల భారత ఐఎన్‌టీయుసి అధ్యక్షులు, సి డబ్లు సి సభ్యులు, కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఏ ఐ సిసి సభ్యులు, మంచిర్యాల ఎమ్మెల్యే, మాజీ మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, బి. జనక్ ప్రసాద్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, చీజబౌా సభ్యులు, ఐఎన్‌టీయుసి సెక్రటరీ జనరల్ హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో కార్మిక ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న నేతలు ఒకే వేదికపై మాట్లాడనున్న నేపథ్యంలో ఈ మహాసభకు ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఐఎన్‌టీయూసీ ప్రస్థానం కార్మిక ఉద్యమానికి పునాదిద**

1947లో ఏర్పడిన ఐఎన్‌టీయుసి, దేశంలో కార్మిక హక్కుల పరిరక్షణకు పునాది వేసిన జాతీయ కార్మిక సంఘంగా గుర్తింపు పొందింది. సంఘర్షణతో పాటు సంప్రదింపుల ద్వారా సమస్యలకు పరిష్కారం సాధించాలన్న విధానంతో, ప్రభుత్వ రంగ సంస్థలైన బొగ్గు గనుల్లో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతోంది. ఇక

నాడు సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఐఎన్‌టీయూసీ సింగరేణి సంస్థ లో నిర్వహించిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికుల మెజారిటీ మద్దతుతో విజయం సాధించి అధికారిక గుర్తింపు సంఘంగా ఎన్నికైంది. నేడు 2023 లో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ప్రాతినిధ్య సంఘం గా గెలిచి కొనసాగుతున్నది. ఈ గుర్తింపు ద్వారా యాజమాన్యంతో నేరుగా చర్చించే అధికారం, జాతీయ స్థాయిలో సింగరేణి కార్మికుల సమస్యలను ప్రతినిధ్యం వహించే బాధ్యత ఐఎన్‌టీయూసీ కు లభించింది.దఐఎన్‌టీయూసీ ద్వారా కార్మికులకు లభించిన లాభాలు కొన్ని పరిశీలిస్తే ..గుర్తింపు సంఘంగా ఉన్న కాలంలో ఈ యూనియన్ ద్వారా సింగరేణి కార్మికులకు అనేక ప్రయోజనాలు చేకూరాయి. వేతన ఒప్పందాల అమలు, డీఏ పెంపు, అలవెన్సుల సవరణ, ఉద్యోగ భద్రత పరిరక్షణ, అవుట్‌సోర్సింగ్ నియంత్రణ, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో ఒప్పందాలు కుదిరాయి. అదేవిధంగా గనుల్లో భద్రతా ప్రమాణాలు, మెడికల్ సదుపాయాల విస్తరణ, కాలనీల అభివృద్ధి, రిటైర్డ్ కార్మికుల పెన్షన్, గ్రాట్యుటీ అంశాల్లోనూ కీలక నిర్ణయాలు అమలయ్యాయి.




## రూ.500 కంటే తక్కువ.. 72 రోజుల వ్యాలిడిటీ

భారతదేశంలో టెలికాం రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్-ఐడియా, బీఎస్ఎన్ఎల్ కంపెనీలు తమ అగ్రస్థానాలను దక్కించుకోవడానికి వివిధ ప్రీపెయిడ్ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను ఎప్పటికప్పుడు ప్రవేశపెడుతూనే ఉన్నాయి. ఇందులో భాగంగానే ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికామ్ సంస్థ బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు తాజాగా 72 రోజుల ప్లాన్ తీసుకొచ్చింది. పోర్ట్‌ఫోలియోలో అత్యుత్తమ ప్రీపెయిడ్ ప్లాన్‌లలో ఒకటి రూ. 500 కంటే తక్కువ ధరకే లభిస్తుంది. ఈ ప్లాన్ రీఛార్జ్ చేసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలున్నాయని సంస్థ తెలిపింది.

**రూ.485 ప్రీపెయిడ్ ప్లాన్**

బీఎస్ఎన్ఎల్ పరిచయం చేసిన ఈ రూ.485 ప్రీపెయిడ్ ప్లాన్ ద్వారా.. యూజర్ అపరిమిత కాల్స్, రోజుకు 2జీబీ డేటా, 100 ఎస్ఎమ్ఎస్/రోజుకు లభిస్తాయి. ఈ ప్యాక్ వ్యాలిడిటీ 72 రోజులు మాత్రమే.

**ఇప్పటికే రూ.251 రీఛార్జ్ ప్లాన్**

బీఎస్ఎన్ఎల్ స్టూడెంట్ ప్లాన్ పేరుతో పరిచయం చేసిన ఈ రీఛార్జ్ ప్లాన్ ధర రూ. 251 మాత్రమే. వ్యాలిడిటీ 28 రోజులు. అంటే రోజుకు 8.96 రూపాయలన్నమాట. ఈ ప్లాన్ రీఛార్జ్ చేసుకుంటే.. ఉచిత కాలింగ్, డేటా, ఎస్ఎమ్ఎస్ ప్రయోజనాలు లభిస్తాయి. ఈ ప్లాన్ పరిమిత కాలం మాత్రమే (నవంబర్ 14 నుంచి డిసెంబర్ 14 వరకు) అందుబాటులో ఉంటుంది. 28 రోజులు అపరిమిత కాల్స్ మాత్రమే కాకుండా 100జీబీ హైస్పీడ్ డేటా, రోజుకు 100 ఎస్ఎమ్ఎస్‌లు పొందవచ్చు. ఇది బీఎస్ఎన్ఎల్ కస్టమర్లందరికీ అందుబాటులో ఉంటుంది. ఈ ప్లాన్ రీఛార్జ్ చేసుకోవాలనుకునే కస్టమర్లు.. బీఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్‌ను సందరించడం ద్వారా, అధికారిక వెబ్‌సైట్ ద్వారా రీఛార్జ్ చేసుకోవచ్చు.

## ఈ-స్కూటర్లకు హోండా గుడ్‌బై!



న్యూఢిల్లీ:యాక్టివా ఎలక్ట్రిక్ స్కూటర్‌కు హోండా గుడ్‌బై పలుకబోతున్నదా అంటే ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. ఎంతో ఆర్భాటంగా దేశీయ మార్కెట్లో ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసిన జపాన్ వాహన సంస్థ హోండా..ఈ స్కూటర్‌కు డిమాండ్ బాగానే ఉన్నప్పటికీ గడిచిన నాలుగు నెలలుగా ఉత్పత్తిని నిలిపివేసినట్టు తెలుస్తున్నది. దేశీయ ఆటోమొబైల్ తయారీదారుల సంఘం(సియామ్) తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈ విషయం బట్టబయలు అయింది.ఈ ఏడాది ఆగస్టు నెల నుంచి ఇప్పటి వరకు ఉత్పత్తిని నిలిపివేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి జూలై వరకు ఆరు నెలలపాటు 11,168 యూనిట్ల ఎలక్ట్రిక్ యాక్టివా ఈ, క్యూసీఐ మాడళ్లను ఉత్పత్తి చేసింది. వీటిలో సగం 5,201 యూనిట్లను డీలర్లకు డెలివరీ చేసింది. విక్రయాలు ఆ స్థాయిలో లేకపోవడంతో ఉత్పత్తిని నిలిపివేసినట్టు తెలుస్తున్నది. ఈ 5,201 యూనిట్లలో 4,461 యూనిట్లు క్యూసీఐ మాడల్ కాగా, మిగతా 740 యాక్టివా ఈ మాడల్ మాత్రమే.తన బ్రాండ్ నుంచి తొలి ఈ-స్కూటర్ ఇదే కావడం విశేషం. ప్రస్తుతం హోండా యాక్టివా ఈ స్కూటర్ ధర రూ.1.17 లక్షలు కాగా, క్యూసీ1 మాడల్ ధర రూ.90,022గా నిర్ణయించింది. సింగిల్ చార్జింగ్‌లో 102 కిలోమీటర్ల వరకు ప్రయాణించనున్నది. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న ఈ స్కూటర్ల ధరల్లో ఇదే తక్కువ అయినప్పటికీ కొనుగోలుదారులు పెద్దగా ఆసక్తి చూపకపోవడం విశేషం. ప్రస్తుతం మార్కెట్లో హోండా స్కూటర్లతోపాటు బజాజ్, టీవీఎస్, ఏథర్, ఓలా, హీరో మోటోకార్ప్‌లు పలు మాడళ్లను విక్రయిస్తున్నాయి.

## వ్యవస్థీకృత లీకేజీలతో బీమాకు దెబ్బ

మోసం, వృథా, పాలసీ ఉల్లంఘనలు తదితర వ్యవస్థీకృత లీకేజీలతో దేశీయ బీమా రంగం ఏటా రూ.10,000 కోట్ల మేర నష్టపోతున్నదని ఓ తాజా రిపోర్టు వెల్లడించింది. దీంతో బీమా రంగంలో విశ్వసనీయత నిశ్శబ్దంగా అంతరించిపోతున్నదని సదరు నివేదిక పేర్కొన్నది.బీమా సంస్థలు, కార్పొరేట్లు, ప్రభుత్వం, రెగ్యులేటర్లు దీనిపై దృష్టిసారించాల్సిన అవసరం ఉందని తెలిపింది.

# బీమా రంగంలోకి విదేశీ పెట్టుబడుల వరద



న్యూఢిల్లీ: బీమా రంగంలోకి విదేశీ పెట్టుబడులకు ఇక లైన్‌క్లియర్ అయింది. గతంలో 74 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించిన నరేంద్ర మోదీ సర్కార్ ఇక నుంచి 100 శాతం ఎఫ్‌డీఐలకు పచ్చజెండా ఊపింది. డిసెంబర్ 1 నుంచి అదే నెల 19 వరకు 15 రోజుల పాటు సాగనున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టబోతున్నది. ఇప్పటికే సంప్రదింపులు పూర్తయ్యాయని, బీమా చట్టం(సవరణ) బిల్లు 2025 ప్రవేశపెట్టబోతున్నట్టు లోక్‌సభ బులిటెన్‌లో వెల్లడించింది.బీమా రంగ పరిమితిని పెంపొందించడంతోపాటు వృద్ధి, అభివృద్ధిని వేగవంతం చేయడం, బీమా రంగ సంస్థల వ్యాపారాన్ని మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ ప్రసంగంలో బీమా రంగంలోకి వచ్చే ఎఫ్‌డీఐల పరిమితిని 74% నుంచి 100 శాతానికి పెంచుతున్నట్టు ప్రకటించారు.

**82 వేల కోట్ల ఎఫ్‌డీఐలు**

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడంలో దేశీయ బీమా రంగం దూసుకుపోతున్నది. ఇప్పటి వరకు ఈ రంగంలోకి రూ.82 వేల కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. ఎఫ్‌డీఐల పరిమితిని పెంచడం, సరళీకృత వ్యాపార విధానాలు, బీమా చట్టం-1938లో భారీ మార్పులు చేయడం కలిసొచ్చింది. బీమా చట్టం 1938ని పలుమార్లు సవరించింది. జీవిత బీమా కార్పొరేషన్ చట్టం 1956, బీమా నియంత్రణ-అభివృద్ధి ఆథార్టీ చట్టం 1999 ప్రకారం సవరించింది. ఇదే క్రమంలో దేశీయ బీమా దిగ్గజం ఎల్ఐసీ తన వ్యాపారాన్ని విస్తరించడానికి కూడా అనుమతిచ్చింది. ప్రతిపాదిత సవరణ ప్రధానంగా పాలసీదారుల ప్రయోజనాలను ప్రోత్సహించడం, వారి ఆర్థిక భద్రతను పెంపొందించడం, బీమా మార్కెట్లోకి అదనపు భాగస్వాముల ప్రవేశాన్ని సులభతరం చేయడం, తద్వారా ఆర్థికాభివృద్ధి, ఉపాధి కల్పనకు దోహదపడుతుంది. ఇతర రంగాల మాదిరిగానే బీమా రంగం పలు సవాళ్లను ఎదుర్కొన్నది.



## ప్రపంచంలో ఎక్కువ కార్లు ఉన్న దేశాలు

ఎద్దుల బండ్లు, గుర్రాలను ప్రయాణానికి ఉపయోగించిన మానవుడు.. నేడు విమానంలో ప్రయాణించేదాకా ఎదిగాడు. ఈ మధ్య కాలంలో కార్లు, బైకులు లెక్కలేనన్ని అందుబాటులోకి వచ్చాయి. ఒకప్పుడు ఇంటికి ఒక వాహనం ఉండేది, కానీ నేడు ఒక్కక్కరికి ఒక్కో వాహనం అన్నట్టు పరిస్థితులు మారిపోయాయి. కొన్ని దేశాల్లో వాహనాలు దాదాపు జనాభా సంఖ్యకు దగ్గరగా ఉన్నాయి. ఈ కథనంలో ఎక్కువ కార్లు ఏ దేశాల్లో ఉన్నాయో చూసేద్దాం..

న్యూజిలాండ్: సుమారు 869 కార్లు / 1000 మంది
అమెరికా (%ఖూూూ%): సుమారు 860 కార్లు / 1000 మంది
పోలాండ్: సుమారు 761 కార్లు / 1000 మంది
ఇటలీ: సుమారు 756 కార్లు / 1000 మంది
ఆస్ట్రేలియా: సుమారు 737 కార్లు / 1000 మంది
కెనడా: సుమారు 707 కార్లు / 1000 మంది
ఫ్రాన్స్: సుమారు 704 కార్లు / 1000 మంది

భారతదేశంలో 1000 మందికి సరాసరిగా 34 కార్లు %ు% 1000 మందికి 185 ద్విచక్ర వాహనాలు మాత్రమే ఉన్నట్లు సమాచారం. పైన వెల్లడించిన దేశాల వరుసలో చూస్తే.. ఇండియా చాలా దూరంలో ఉంది.

## రీకాల్ ప్రకటించిన కేటీఎం

కేటీఎం కంపెనీ తన 2024 లైనప్ బైకులకు ప్రపంచవ్యాప్తంగా రీకాల్ ప్రకటించింది. ఇందులో 125 డ్యూక్, 250 డ్యూక్, 390 డ్యూక్, 990 డ్యూక్ వంటివి ఉన్నాయి. ఫ్యూయెల్ ట్యాంక్ క్యాప్ సీల్స్ చిన్న పగుళ్లు ఏర్పడవచ్చు. దీనివల్ల పెట్రోల్ లీక్ అయ్యే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకునే కంపెనీ రీకాల్ జారీ చేసింది.2024 మోడళ్లను కొనుగోలు చేసిన కేటీఎం బైక్ వినియోగదారులు.. ఈ సమస్యను ఉచితంగానే పరిష్కరించుకోవచ్చు. దీనికోసం వారు కంపెనీ అధీకృత సేవా కేంద్రాలను సందర్శించాల్సి ఉంటుంది. దీనికోసం బైకర్స్ ప్రత్యేకంగా డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు.

బజాజ్ ఆటో చేతికి కేటీఎమ్

దేశీ ద్విచక్ర వాహన దిగ్గజం బజాజ్ ఆటో తాజాగా ఆస్ట్రియన్ బైక్ కంపెనీ కేటీఎమ్‌లో మెజారిటీ వాటా సొంతం చేసుకుంది. 80 కోట్ల యూరోల(రూ. 7,765 కోట్లు) విలువైన ఒప్పందానికి యూరోపియన్ నియంత్రణ సంస్థల నుంచి అనుమతి పొందడం ద్వారా అదనపు వాటాను కొనుగోలు చేసినట్లు బజాజ్ ఆటో తెలియజేసింది.



# ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ ఇచ్చే బ్యాంకులు




పెట్టుబడి సురక్షితంగా ఉండాలనుకునే పెట్టుబడిదారులు.. ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఇన్వెస్ట్ చేస్తారు. ఇక్కడ మీ డబ్బు సురక్షితంగా ఉండటమే కాకుండా, స్థిర రాబడి కూడా పొందవచ్చు. అయితే ఇందులో పెద్ద మొత్తంలో లాభం రాకపోయినా.. నష్టం మాత్రం ఉండదు. అయితే మీకు వచ్చే రాబడి వివిధ బ్యాంకులు అందించే వడ్డీ రేట్ల మీద ఆధారపడి ఉంటుంది. ఈ కథనంలో ఏ బ్యాంక్ ఎంత వడ్డీ ఇస్తుందో తెలుసుకుందాం.

సాధారణంగా వడ్డీ రేట్లలో పెద్దగా తేడా ఉండదు, కానీ 50 బేసిస్ పాయింట్ల చిన్న వ్యత్యాసం కూడా మీ పెట్టుబడిని గణనీయంగా పెంచుతుంది. లాభం అనేది ముఖ్యంగా పెట్టుబడి పెట్టిన మొత్తం గణనీయంగా ఉన్నప్పుడు కాలపరిమితి ఎక్కువగా ఉన్నప్పుడు ఆశించవచ్చు.

**ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు**

%ఎణఖీజ% బ్యాంక్: ఈ బ్యాంక్ సాధారణ పౌరులకు మూడేళ్ల కాలపరిమితి డిపాజిట్‌పై 6.45%, సీనియర్ సిటిజన్లకు 6.95% అందిస్తుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్ అనేది 18 నెలల నుంచి 21 నెలల మధ్య కాలపరిమితి ఉన్నప్పుడు ఈ బ్యాంక్ కొంత ఎక్కువ వడ్డీ అందిస్తుంది.

ఈ ప్రైవేట్ రంగ బ్యాంకు.. సాధారణ పౌరులకు మూడేళ్ల కాలపరిమితి గల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.6% వడ్డీని, సీనియర్ సిటిజన్లకు 7.2% వడ్డీని అందిస్తుంది.

**కోటక్ మహీంద్రా బ్యాంక్:** ఇది మూడు సంవత్సరాల కాలపరిమితి కలిగిన సాధారణ పౌరులకు 6.4%, సీనియర్ సిటిజన్లకు 6.9% వడ్డీని అందిస్తుంది. అయితే, 391 రోజుల నుంచి రెండు సంవత్సరాల కంటే తక్కువ కాలపరిమితి కలిగినప్పుడు.. బ్యాంక్ అత్యధికంగా 6.7%, 7.2% వడ్డీని అందిస్తుంది.

**ఫెడరల్ బ్యాంక్:** ఈ ప్రైవేట్ రంగ బ్యాంకు తన మూడు సంవత్సరాల డిపాజిట్లపై సాధారణ పౌరులకు 6.7% %ు% సీనియర్ సిటిజన్లకు 7.2% వడ్డీని అందిస్తుంది. అత్యధిక వడ్డీ ఇచ్చే బ్యాంకుల జాబితాలో ఇది ఒకరి కావడం గమనార్హం.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారతదేశంలోని అతిపెద్ద బ్యాంకు అయిన.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన మూడేళ్ల డిపాజిట్లపై సాధారణ పౌరులకు 6.3% వడ్డీని %ు% సీనియర్ సిటిజన్లకు 6.8% వడ్డీని అందిస్తుంది. రెండు, మూడు సంవత్సరాల మధ్య కాలపరిమితి ఉన్నప్పుడు కొంత ఎక్కువ వడ్డీ (6.45% %ు% 6.95%) అందిస్తుంది.

**కెనరా బ్యాంక్:** ఈ బ్యాంక్ మూడు సంవత్సరాల డిపాజిట్లపై సాధారణ పౌరులకు 6.25% %ు% సీనియర్ సిటిజన్లకు 6.75 వడ్డీని ఇస్తుంది. అయితే, 444 రోజుల కాలపరిమితి ఉన్నప్పుడు అత్యధిక రేట్లు (6.5%%& 7%) పొందవచ్చు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: ఇది మూడు సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సాధారణ పౌరులకు 6.6% %ు% సీనియర్ సిటిజన్లకు 7.1% వడ్డీని అందిస్తుంది.

# టాలీవుడ్ డెబ్యూకి బాలీవుడ్ బ్యూటీస్ రెడీ

టాలీవుడ్‌లోకి బాలీవుడ్ కొత్తందాలు క్యూ కడుతున్నాయి. ఇప్పటికే యుఫోరియాతో టీటౌన్ ఎంట్రీ తీసుకుంది సారా అర్జున్. చైల్డ్ ఆర్టిస్టుగా పరిచయమైన ఈ అమ్మాయి.. ధురంధర్‌తో పూర్తిగా హీరోయిన్ మెటీరియల్‌గా మారింది. ఈ సినిమా కన్నా ముందే యుఫోరియాకు కమిటైన ఈ యంగ్ బ్యూటీ.. ఇందులో మైనర్ గర్ల్‌గా కనిపించింది. గత ఏడాది బాలీవుడ్ తెరంగేట్రం చేసిన స్టార్ కిడ్ రాషా తడానీ.



ఆజాద్ మూవీతో అడుగుపెట్టిన రవీనా తనయ.. ఆ బొమ్మ ఫ్లాపైనా వూయమ్మ అంటూ యూత్‌ను కట్టిపడేసింది. నెక్స్ సౌత్ బిగ్గెస్ట్ ఇండస్ట్రీలోకి లాంచ్ అవుతోంది భామ. మహేష్ బాబు బ్రదర్ రమేష్ తనయుడు జయకృష్ణ హీరోగా ఇంట్రడ్యూస్ అవుతోన్న శ్రీనివాస మంగాపురంలో మంగాగా కనిపించబోతుంది రాషా. ఈ నట వారసుల్ని తెరకు పరిచయం చేయబోతున్నాడు అజయ్ భూపతి. లపతా లేడీస్‌తో పాపులారిటీ తెచ్చుకున్న బాలీవుడ్ న్యూ టాలెంట్ గర్ల్ నితాన్షీ గోయల్ టాలీవుడ్ గడ్డపై అడుగుపెట్టబోతుంది. అయితే ఈమె థియేటర్స్ ఆడియన్స్ కాకుండా ఓటీటీతో హాయ్ చెప్పబోతుంది. ఆనంద్ దేవరకొండతో తక్షకుడు అనే మూవీలో నటిస్తోంది నితాన్షీ. తర్వలో నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతుంది ఈ మూవీ. ఈ బాలీవుడ్ ముద్దుగుమ్మలో టాలీవుడ్ ఆడియన్స్‌కు చేరవయ్యేది ఎవరో..? లెట్స్ సీ









# వెంకటేష్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. గురూజీ సినిమాపై క్రేజీ రూమర్!


ప్రేక్షకుల మదిలో ఎప్పుడూ కొన్ని చిత్రాలు అలా మెదులుతూనే ఉంటాయి.. అలాంటి సినిమాలో 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వంటి క్లాసిక్ సినిమాలు ముందు వరుసలో ఉంటాయంటే అతిశయోక్తికాదు. ఈ సినిమాలకు త్రివిక్రమ్ స్టోరీ రైటర్‌గా పని చేసిన విషయం తెలిసిందే. 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' లాంటి అందరినీ అలరించిన సినిమాల తర్వాత విక్టరీ వెంకటేష్ హీరోగా,



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ డైరెక్టర్‌గా వస్తున్న చిత్రం 'ఆదర్శకుటుంబం' (ఎశీబంవ చీశీ. 47). ఈ సినిమాపై ప్రేక్షకులల్లో మంచి హైప్ ఉంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సినిమాల ప్రభావం, వెంకీ మార్క్ కామెడీ టైమింగ్, గురూజీ అదిరిపోయే డైలాగ్స్ కోసం, ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు.

ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ సుమారు 100 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తుందని సినీ సర్కిల్‌లో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈ చిత్రంలో వెంకీ మామా సరసన శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం గురించి ఏ అప్డేట్స్ వచ్చిన సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. తాజాగా ఈ చిత్రం గురించి ఒక క్రేజీ రూమర్స్ జోరుగా ప్రచారం అవుతుంది. ఇంతకీ ఆ రూమర్ ఏంటంటే.. ఈ సినిమా సెకండ్ హాఫ్‌లో ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో పాటు ఫుల్ ఎమోషనల్ సీక్వెన్స్ ఉంటాయని సమాచారం. వాటికి తగ్గట్టుగా సెకండ్ హాఫ్‌లో వెంకీ మామా పాత్రపై ఓ ఫ్లాష్ బ్యాక్ ను ప్లాన్ చేశారని టాక్ నడుస్తుంది. ఈ ఫ్లాష్ బ్యాక్‌ను షూట్ చేయడానికి ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోలో భారీ ఇంటి సెట్ వేస్తున్నారని సమాచారం. ఈ భారీ సెట్ లో కీలకమైన సన్నివేశాలను షూట్ చేయనున్నట్లు ప్రచారం జరుగుతుంది. మధ్యతరగతి కుటుంబ నేపథ్యంలో సాగే ఈ చిత్రం 2026 వేసవి కానుకగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

# విజయ్ రష్మిక పెళ్లి ముహూర్తం ఫిక్స్.. వెడ్డింగ్ కార్డ్ వైరల్!




టాలీవుడ్ సెన్సేషనల్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల పెళ్లి గురించి గత కొన్నాళ్లుగా వరుస వార్తలు వైరల్ అవుతున్నా విషయం తెలిసిందే. అయితే ఈ సారి ఏకంగా వారి వివాహ నిశ్చయ తాంబూలాల ఆహ్వాన పత్రిక (ఔవఎఎఱఅస్త్ర ×అజఙ్ఖఱశీఅ) ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వెడ్డింగ్ కార్డ్ ప్రకారం, వీరిద్దరి వివాహం ఫిబ్రవరి 26, 2026న అత్యంత సన్నిహితుల సమక్షంలో ఒక ప్రైవేట్ వేడుకగా జరగనుందట. ఆ తర్వాత సినీ రాజకీయ ప్రముఖుల కోసం మార్చి 04, 2026 (బుధవారం) సాయంత్రం 7 గంటల నుండి హైదరాబాద్‌లోని ప్రఖ్యాత తాజ్ కృష్ణ (ఖుం ఖతీఅంష్ట్రఱ) హోటల్‌లో గ్రాండ్ వెడ్డింగ్ రిసెప్షన్ ఏర్పాటు చేశారట. విజయ్ దేవరకొండ తన పేరు మీద (రష్మిక తరఫున కూడా) ఈ ఆహ్వాన పత్రికను పంపిస్తూ, తమ కొత్త జీవిత ప్రయాణానికి అందరి ఆశీస్సులు కావాలని కోరుకున్నారు. ఇప్పటికే ఈ వేడుకకు సంబంధించి విజయ్ స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానించిన ఫోటోలు బయటకు రావడం, ఇప్పుడు ఈ వెడ్డింగ్ కార్డ్ కూడా లీక్ అవ్వడంతో వీరి పెళ్లి వార్త అధికారికంగా ధృవీకరించబడినట్లయింది.

# రాజ్‌కమల్ ఫిల్మ్స్ నుంచి మరో సెన్సేషన్..

తమిళ ప్రేక్షకుల మనసుల్లో స్టార్ హీరోగా స్థానం సంపాదించుకున్న నటుడు శివకార్తికేయన్. ఆయన తాజా తన 26వ చిత్రానికి సంబంధించిన అధికారిక టైటిల్ ప్రకటించాడు. ఇంతకీ శివకార్తికేయన్ కొత్త సినిమా టైటిల్ ఏంటో తెలుసా.. 'సెయోన్' ఈ చిత్రాన్ని భక్తి, ఫాంటసీ, రూరల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించనున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ (=ఖఖీX) బ్యానర్‌పై కమల్ హాసన్ నిర్మిస్తున్నారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'అమరన్' సినిమా ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో తెలిసిందే. తాజా మళ్లీ వీరి కాంబోలో మరొక సినిమా వస్తుండటంతో ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 'వీరం ఉండు వెట్రి ఉండు' అనే తాగ్‌లైన్‌తో రిలీజ్ అయిన ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్లలో శివకార్తికేయన్ రఫ్ అండ్ టఫ్ లుక్‌లో, మయూరం (పీకాక్) ఆభరణాలు, సాంప్రదాయ ఆయుధంతో వీరుడిలా కనిపిస్తున్నాడు. ఈ లుక్ భక్తిని, మాస్ ఎనర్జీని ఒకేసారి చూపిస్తుంది. శివకుమార్ మురుగేశన్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు. రేపు ఉదయం (ఫిబ్రవరి 17 ఉదయం 10 గంటలకు) నిర్వహించనున్న స్పెషల్ ఈవెంట్‌లో ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ తెలిసే ఛాన్స్ ఉంది.

